విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 12 అక్టోబరు 2024 | 8 పేజీలు

విజయానికి ప్రతీక
దసరా పండుగ
8లో

- హర్యానాలో కాంగ్రెస్ వైఫల్యం తప్పు... ఇండియా కుటమిది కాదు
- లడ్డూ పేరుతో రాజకీయం తగదు
- సనాతన ధర్మం పేరుతో సెక్యులరిజంకి వ్యతిరేకంగా పనులు చేస్తున్నారు
- రాష్ట్ర ప్రభుత్వం మద్యంను ఆదాయ వనరుగా భావించడం తప్పు
- కొత్త సీసాలో పాత మద్యం
- విశాఖ ఉక్కును రక్షించు కోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ వెల్లడి

జమిలీ ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం

హర్యానాలో కాంగ్రెస్ వైఫల్యం తప్పు.. ఇండియా కూటమి వైఫ్యలం కాదు అని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో లో సి.పి. ఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ హర్యానాలో కాంగ్రెస్ వైఫల్యం తప్పు.. ఇండియా కూటమి వైఫ్యలం కాదు అని ఆయన పేర్కొన్నారు.దేశంలో మోడీ గ్రాఫ్ పడిపోయిందని తెలిపారు.మోదీ వలన బీజేపీ కి నష్టం వస్తుందని పి.ఎం.ఓ కార్యాలయం కి అర్.ఎస్.ఎస్ కార్యాలయం మధ్య అంతరాయం పెరిగిందన్నారు.

- వార్త మెయిన్‌లో

ముల్లోకాలను పాలించే...

శ్రీనివాసుడి మహారథోత్సవం

వేడుకగా రథోత్సవం భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన శుక్రవారం ఉదయం 7 గంటలకు ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్ప స్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీథులలో విహరింప జేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు.

మహారథోత్సవం

(మొదటి పేజీ తరువాయి) గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమో గాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైనది. "రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే" అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పనతో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనర థాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ఆయుధ పూజ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాష్టమిని పురస్కరించుకుని శుక్రవారం ఆయుధ పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులతో పాటు పరివార దేవతలు, స్వామి అమ్మవార్ల ఉత్సవాల్లో వినియో గించే వాహనాలను విశేషంగా అలంకరించి పూజలు చేశారు. అదేవిధంగా ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఆయుధ పూజ లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎస్.ఆర్ కృష్ణారెడ్డి, సూప రింటెం డెంటు, సీఎస్వో నాగభూషణం యాదవ్, ఆలయ తనిఖీ దారు హరిబాబు యాదవ్, వేద పండితులు, అర్చకులు, అధికా రులు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర – వెంకటగిరి: ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి డిపో చెందిన ఎనిమిది ఆర్టీసీ బస్సులను వెంకటగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు,సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో ఆర్టీసీకి పూర్వైభం తీసుకొస్తాం, వెంకటగిరి నుండి చెన్నైకు, వెంకటగిరి నుండి బెంగళూరు, వెంకటగిరి నుండి విజయవాడకు నూతన సర్వీసులను ఆర్టీసీ అధికారులతో సంప్రదించి ప్రజలకు అందుబాటులో కొత్త ఆర్టిసి బస్సులను ప్రారంభించుకున్నాం అని అన్నారు, వెంక టగిరి రూరల్ గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు ఆర్టీసీ ప్రయాణం అందుబాటులో తీసుకువచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. రానున్న రోజుల్లో ఆర్టీసీకి పూర్వం వైభవం వస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి నూతన ఆర్టీసీలు బస్సులు కొనుగోలు చేసి ప్రతి డిపోకి రానున్న రోజుల్లో ఐదు బస్సులు కల్పించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

గుర్తుతెలియని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి మండలం రాయలపురం పంచాయతీలో గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుడు భారీ వృక్షం పైకి ఎక్కి ఉరి వేసుకున్నాడు. 20 అడుగుల ఎత్తులో వేలాడుతున్న మృతదేహం చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారిస్తున్నారు.

ఇసుక అక్రమ రవాణాపై అర్ధరాత్రి తనిఖీలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: స్వర్ణముఖినదిలో ఇసుక అక్రమ రవాణాపై శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి గురువారం అర్ధరాత్రి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఇసుకను సొంత అవసరా లకు కాకుండా వ్యాపారావసరాలకు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని స్వర్ణముఖి నది నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న విషయమై ఇటీవల వివిధ దినపత్రికల్లో కథనాలు వచ్చిన నేపథ్యంలో ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి స్పందించారు. తొట్టంబేడు మండలం పెన్నలపాడు రీచ్, ఏర్పేడు మండలం బండారుపల్లి రీచ్ లను తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెన్నలపాడు రీచ్ వద్ద తవ్వకాలు జరగకుండా ట్రెంచ్ ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో తెలి పారు. ఫలితంగా ఇక్కడ ఇసుక అక్రమ తవ్వకాలు జరిగే అవకాశం లేదన్నారు. ప్రస్తుత తనిఖీల్లో కూడా ఎక్కడా కూడా ఎక్స్కవేటర్లు, హిటాచీలు కానరాలేదని వివరించారు. అనంతరం బండారుపల్లి ఇసుక రీచ్ లో తనిఖీలు నిర్వహించారు. ఈయన వెంట తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ఇన్ఫెక్షన్ మెనింజైటిస్‌ను వ్యాక్సిన్‌తో నివారించవచ్చు

– ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మునిశేఖర్

విశాలాంధ్ర – తిరుపతి రూరల్ : వ్యాక్సిన్ ద్వారా నివారించగల ఒక తీవ్రమైన ఇన్ఫెక్షన్ మెనింజైటిస్ దీనిని ముందస్తుగా గుర్తించి టీకా ద్వారా నివారించి గ్రామాలను కాపాడువచ్చని వైష్ణవి హాస్పిటల్ ఎండి ,పీడియాట్రిక్ డాక్టర్ జె.మునిశేఖర్ తెలియజేశారు. ప్రపంచ మెనిం జైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైష్ణవి హాస్పిటల్ లో అవగాహన సదస్సు నిర్వహిం చారు. మెనింజైటిస్ అనేది మెదడు,వెన్నుపాము (మెనింజెస్)చుట్టూ ఉన్న రక్షిత పొరల వాపు,సాధా రణంగా బ్యాక్టీరియా ,ఫంగల్, వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల వస్తుందని పేర్కొన్నారు.మెనింజైటిస్ బారిన పడిన రోగులలో క్లినికల్ లక్షణాలు, వ్యాధి తీవ్రత (తీవ్రమైన, సబ్-అక్యూట్, క్రానిక్), ఎదడు ప్రమేయం (మెనింగో-ఎన్సెఫాలిటిస్) శారీరక సమస్యలు ఆధారంగా మారుతూ ఉంటాయన్నారు. మెనింజైటిస్ సాధారణ లక్షణాలు మెడ పట్టేయడం, జ్వరం, మానసిక స్థితి మారడం, తలనొప్పి, వికారం వాంతులు వంటివి ఉంటాయి. తక్కువగా కనిపించే లక్షణాలలో మూర్ఛలు, కోమా నరాల సంబంధిత లోపాలు (ఉదాహరణకు వినికిడి లేదా దృష్టి లోపం, అభిజ్ఞా బలహీనత, అవయవాల బలహీనత ఉంటాయన్నారు. రోగనిరోధక శక్తి లేని వ్యక్తులు, రద్దీ వాతావరణంలో నివసించే కళాశాల విద్యార్థులు, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించ దానికి టీకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. ఈ ప్రాణాంతక వ్యాధిని ఎదుర్కోవడానికి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి)మెనింగోకాకల్ వ్యాక్సిన్ను 9-23 నెలల మధ్య 2-డోస్ లుగా ఇవ్వాలన్నారు. ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్న 2 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు వారికి ఒక డోస్ గా సిఫార్సు చేయబడుతుందని తెలిపారు. చురుకై న చర్యలు తీసుకోవడం వల్ల రేపటి తరాన్ని రక్షించవచ్చని, అది అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్దరిస్తుందని డాక్టర్ మునిశేఖర్ తెలిపారు.

మహిషాసుర మర్ధిని దేవిగా శ్రీ కట్టపుట్టాలమ్మ

విశాలాంధ్ర – రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడి గ్రామంలో వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ దేవాలయంలో జరుగుతున్న దసరా శరనవరాత్రు లు ఉత్సవాలలో భాగంగా 10వ రోజు శ్రీ కట్ట పుట్టాలమ్మ అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి గా దర్శనమిచ్చారు.శుక్రవారం తెల్లవా రుజామున ఆలయ పూజారులు విశేష అభిషేకాలు నిర్వహించి అమ్మ వారిని శోభాయ మానంగా అలంకరించారు. దేవి శరనవరాత్రు లలో విశిష్టమైన శుక్రవారం కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఖయా కర్పూరం సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వంశపారపర్య ధర్మకర్త కురకాల్వ రామచంద్రయ్య కుమారుడు కురకాలువ వాసు అమ్మవారికి జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఆలయ నిర్వాహ కులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భ ంగా వాసు మాట్లాడుతూ స్వయంబుగా వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ తల్లి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నా మని తెలిపారు. తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ రూపాలలో భక్తుల ను కటాక్షించారని అన్నారు. శనివారం జరిగే దసరా మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

పిచ్చాటూరులో వేడుకగా మలయ పెరుమాళ్ స్వామి ఊరేగింపు

– మధ్యాహ్నం ఆలయం ప్రాంగణంలో అన్నదానం
– ఊరేగింపులో ఆకట్టుకున్న చిన్నారుల పండరి భజనలు



విశాలాంధ్ర- పిచ్చాటూరు : తమిళ పురట్టాసి నెల నాల్గవ శనివారంను పురస్కరించుకుని మండల కేంద్రమైన పిచ్చాటూరులో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయ పెరుమాళ్ స్వామి ఊరేగింపు వేడుకగా జరిగింది. అంతకుముందు ఉదయం ఆలయంలోని మూలవిరాట్ కు అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు చేసి, వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో అందంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.మధ్యాహ్నం గోవింద భక్తులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .సాయంత్రం ఆలయంలోని ఉత్సవ మూర్తులను ట్రాక్టర్ పై అధిష్టించి వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం గ్రామంలో ఊరేగించారు. ఈ ఊరేగింపులో శ్రీ దౌపతి దేవి భజన బృందం చిన్నారుల పండరి భజనలు గ్రామంలో ఆకర్షించారు.గోవింద మాల ధరించిన భక్తులు ఊరేగింపులో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

IN THE COURT OF THE LXII ADDL. CITY CIVIL AND SESSIONS JUDGE AT BANGALORE (CCH-63)

O.S. No. 3377/2022

Between: MahendraRaju. V A.K.A Manoj ...**Plaintiff**

And: Vinay Kumar K.U. And Others ...**Defendants**

SUMMONS TO DEFENDANT No.1 and 2

Defendant No. 1. Sri. Vinay Kumar K U Aged about 27years. R/at. No.6, 3rd Floor, 9th A cross Maruthinagar, Bangalore-560094

Defendant No.2. Smt. Manjula W/o. Late V. SubramanyaPradeep R/at.31-90/1-6-1, Teachers Colony Kothalndlu, Punganur, Chittor, Andhra Pradesh-517247.

Whereas the plaintiff have filed the above suit for the relief of recovery of money Rs.3,05,000/-(Rupees Three Lakh Five Thousand Only) against the defendants as per the settlement agreement dated: 28-07-2021 and you are hereby summoned to appear before the Hon'ble LXII ADDL. City Civil & Sessions Judge (CCH-63) at Bengaluru on **19-10-2024 at 11.00am.**, either in person or by pleader to answer the questions to the same, failing which the suit will be heard and determined as exparte.

Given under my hand and seal of the court on this the 26/9/2024

By Order of the Court
Sd/- Senior Sheristedar
City Civil Court, Bengaluru

Advocate for plaintiff

CHANGE OF NAME

I, PATAN SHAMSHAD KHAN (Old Name), Residing at D.No. 11/186, Maya Bazar, East Gudur, Tirupati Dt, AP. Here by declare that I have changed my name as PATHAN SHAMSHAD KHAN (New Name)

S/o.BUDEKHAN.

గూడూరు - తిరుమల బస్సు సర్వీస్‌లు ప్రారంభించేందుకు కృషి

- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు- తిరుమల బస్ సర్వీస్ లను త్వరలో తిరిగి పునరుద్ధరించే విధంగా కృషి చేస్తామని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రయాణికులకు హామీ ఇచ్చారు . గూడూ రు పట్టణం ఆర్టీసీ డిపోలో నూతనంగా ఏర్పాటు చేసిన గూడూరు పొదలకూరు మూడు సర్వీస్ బస్సులను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు . గూడూరు - పొదలకూరు నూతన సర్వీస్ బస్సులను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు తిరుమల బస్ సర్వీసులు వైసీపీ పాలనలో ఎత్తివేయడం దారుణమని తిరిగి గూడూరు తిరుమల బస్ సర్వీస్ అందుబాటులోకి తీసుకొస్తామని అందుకు సంబంధించి సంబంధిత అధికారులు మంత్రితో చర్చిస్తామని పేర్కొన్నారు . అదేవిధంగా అన్ని బస్సులు గూడూరు పట్టణంలోనికి వచ్చే విధంగా డిపో మేనేజర్ చొరవ చూపాలని తాను కూడా ఉన్నతాధి కారులతో మాట్లాడతానని తెలిపారు . ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు . గూడూరు ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అధికారులు చొరవ చూపాలని అవసరమైన మేరకు మా నాయకులు సహకరిస్తారని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ , సిబ్బంది, టీడీపీ నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, వాటం బేడు శివ కుమార్ , రహీమ్, ,తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి జన్మదినం శుక్రవారం రోజున కావడంతో మున్సిపల్ చైర్మన్ హలీం భాష మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి చంద్ర రెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు సర్పంచులు ఎంపిటిసి లు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వైయస్సార్ విగ్రహం ఎదుట భారీ కేకును కట్ చేసి ఒకరుకొకరు తినిపించుకొని జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు వైఎస్ఆర్సిపి యువత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చిత్తూ రు మాజీ ఎంపీ రెడ్డప్ప మాట్లా డుతూ ఎందరికో ఆదర్శప్రాయుడు ఎంతోమందిని రాజకీయాల్లో రాణించేలాగా కృషిచేసిన మహానాయకుడు జిల్లాలోని వైయస్సార్ పార్టీని తన భుజాన వేసుకుని పార్టీ స్థాపించిన నాటు నుండి ఇప్పటివరకు బలోపేతం చేసిన నేత బడుగు బలహీన వర్గాలకు అధికారాన్ని కట్టబెట్టిన నేత ఆపదలో ఉన్నవారికి అభయన్న హస్తం అంది ంచే నేత జిల్లాలో ఉన్న ప్రజలకు కుటుంబ పెద్దగా ఉన్న మహానేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆ భగవంతుని ఆశీస్సులతో ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు కొండవీటి నాగభూషణం ఫక్రుద్దీన్ షరీఫ్ పట్టణ అధ్యక్షులు బృందావనం జయరాం రూరల్ అధ్యక్షులు కొత్తపల్లి చెంగ రెడ్డి నాయకులు ఆవుల అమరేంద్ర నూకల జయరాం రెడ్డి రాజశేఖర్ రెడ్డి రాజేష్ హేమంత్ తదితర నాయకులు కౌన్సిలర్లు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

శ్రీ చండీ రూపమై వర్ధిల్లిన శ్రీ చాముండేశ్వరి దేవి

విశాలాంధ్ర - పుంగనూరు: దుష్ట నివారిణి, కష్టసంహారిణీ సకలభయ హారిణిగా సమస్త లోకాలు కీర్తించబడే శ్రీ చండీ రూపంలో శ్రీ సప్త మాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి మూలవిరాట్టు శుక్రవారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో రుత్వికులు వేద పారాయణంతోపాటు వివిధ హెూమాలను నిర్వహించారు అనంతరం అమ్మవారి మూలవిరాట్ ను వివిధ ప్రాంతాలను తెప్పించిన వివిధ జరాలతో అభిషేకించారు. సుగంధ ద్రవ్య తైల మధుర ఫలములతో అమ్మవారికి పలుమార్లు అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ చండీ హెూమం లో పాల్గొనేందుకు ఆలయ పరిసర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులచే హెూమ ద్రవ్య సమర్పణ పూర్ణాహుతి మహా మంగళహారతి ఇచ్చారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి వారి బృందం చే అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.

జనావాసాల్లో టపాకాయల విక్రయానికి అనుమతి ఇవ్వొద్దు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనావాసాల మధ్య టపాకాయల విక్రయానికి అనుమతి ఇవ్వొద్దని విద్యార్థి, యువజన సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో టపాకా యల విక్రయానికి అనుమతి ఇవ్వడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కళాశాల చుట్టూ ప్రభుత్వ ఆస్పత్రి, ఆర్టీసీ బస్టాండు, సమీకృత వసతి గృహం, విద్యుత్ సబ్ స్టేషన్, ప్రైవేటు పాఠశాల ఉన్నాయన్నారు. వీటిని దృష్టిలో టపాకాయల విక్రయానికి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి ముని చందు, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు జాకీర్, అభి, సతీష్, విష్ణు,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో శ్రీ చాముండేశ్వరీ దేవి అమ్మవారు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట క్రాస్ రోడ్డు ఎల్ఎస్ నగర్ సమీపంలో వెలసిన శ్రీ శక్తి చాముండేశ్వరీ దేవి ఆలయంలో శర్ననవ రాత్రులు 9వ రోజున చాముండేశ్వరి దేవి శ్రీమహి షాసుర మర్దిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు .ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకం, అలంకరణ, హెూమములు, నిర్వహించి భక్తులకు దర్శనం ఇచ్చారు.మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుదేవి సింగ్, జయరామ్ నాయడు, సరస్వతి,క్రిష్ణ వేణి, ప్రభాకర్ ,సరళ మోహన్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి,పురోహితులు,సిబ్బంది పాల్గొన్నారు.

మూడు పూటలా సంతృప్తికర భోజనం

- భక్తులు, కళాకారులకు నిరంతర సరఫరా

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివస్తున్నారు. జిల్లా నలుమూ లల నుంచి కళాకారులు పెద్ద ఎత్తున తరలి రావడంతో వారందరికీ మూడు పూటలా భోజన వసతి ఏర్పాటు చేశారు. ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి దగ్గరుండి వారందరికీ రుచికరమైన వంటకాలతో ఉద యం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనంను నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు కూడా అన్నదాన కేంద్రం వద్దకు చేరుకుని కడుపునింపుకుని ఆనందంగా వెళుతున్నారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం నుంచి పసందైన వంటకాలతో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుండటంతో భక్తులు కూడా ఎక్కడా వృధా చేయకుండా ఆకలితీర్చుకుంటున్నారు. గరుడవాహన సేవ రోజు కూడా వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేయడంతో తొక్కిసలాట చోటు చేసుకో కుండా పోలీసులు, వాలంటీర్లు భక్తులను కట్టడి చేసి అందరికీ సరిపడ భోజనం అందించారు. రాత్రి 8గంటల నుంచి అర్ధరాత్రి 12గంటల వరకు నిరంతరాయంగా భక్తులు అందరికీ భోజనం సరఫరా చేయడం గమనార్హం.

ఎన్ఎంయు ఆర్టీసీ యూనియన్‌లో

వైయస్ఆర్ యూనియన్ విలీనం

విశాలాంధ్ర-సత్యవేదు: సత్యవేడు ఆర్టీసీ డిపోకు సంబంధించి నేషనల్ మజ్దూర్ యూనియన్లో వైయస్సార్ ఆర్టీసీ యూనియన్ విలీనం అయినట్టు ఎన్ఎమ్ యు రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఎన్ఎంయు కార్యాలయంలో ఎన్ఎమ్ యు ఉమ్మడి జోనల్ ప్రెసిడెంట్ కుమార్,రీజినల్ ప్రెసిడెంట్ పెరు మాళ్ సమక్షంలో జరిగిన ఒక కార్యక్రమంలో డిపోలో పనిచేస్తున్న 35 మంది వైయస్సార్ యూనియన్ కార్మికు లందరూ ఎన్ఎంయు యూనియన్లోకి చేరారు. వీరం దరికీ యూని యన్ కండువాలు కప్పి ఎన్ఎంయు నేతలు సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎన్ఎంయు రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిం చడంలో నాటి నుంచి నేటి వరకు ఎన్ఎ ంయు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్టు గుర్తు చేశారు.పైగా కార్మిక సమస్యల పట్ల నిరంతరం అలు పెరగని పోరాటం చేస్తున్న ఏకైక ఆర్టీసీ యూనియన్ ఎన్ఎంయు మాత్రమేనన్నారు. కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యల విషయంలో ఎప్పుడు కూడా ఆర్టీసీ యాజ మాన్యంతో రాజీ ప్రసక్తే ఉండదన్నారు.దీన్ని గుర్తించడం వల్లే వైయ స్సార్ ఆర్టీసీ యూనియన్ కార్మికులు కూడా ఎన్ఎమ్యులు చేరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రీజనల్ కార్యదర్శి బి.స్. బాబు,అసిస్టెంట్ సెక్రట రీ అరుముగం,డిపో కార్య దర్శి స్.వెంకటేష్, వి. పి.సారధి, యుగంధర్ తదితరులు ఉన్నారు.

ఈనెల 16వ తేదీన మండలసర్వసభ్య సమావేశం

- ఇంచార్జ్ ఎంపీడీవో శేఖర్

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండల సర్వసభ్య సమావే శాన్ని ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో శేఖర్ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించినున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు జడ్పీటీసీ, ఎంపీటీసీలు,ప్రజా ప్రతిని ధులు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు,మండల స్థాయి అధికారులు తమ తమ నివేదికలతో హాజరుకావాలని ఆయన కోరారు. సమా వేశంలో ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు.

మహిషాసుర మర్ధిని అవతారంలో ఏకవీర దేవి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : మండలం లోని గొల్లపల్లి లో ఉన్న సురభి గో సంరక్షణ శాలలో శరన్నవ రాత్రులు ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఏక వీర సేవా ఫౌండేషన్ వ్యవస్థా పకులు పూజ్య ప్రతాప్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారు మహిషాసుర మర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు అనంతరం భక్తులచే దర్బార్ సేవ, కుంకుమ అర్చనలు జరి గాయి. భక్తి పాటలు కచేరి జరిగింది భక్తులకి తీర్థప్రసాదాలు అన్నదానం నిర్వహించారు.

శ్రీ శక్తి చాముండేశ్వరి అమ్మవారికి

కల్యాణ వెంకన్న సారె సమర్పణ

- తుమ్మలగుంట గ్రామ పొలిమేర్ల వరకు సారె తెచ్చిన చెవిరెడ్డి

- ఆపై అమ్మవారి ఆలయం వరకు సారె తీసుకువచ్చిన హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం ఎల్ఎస్ నగర్ సమీపంలో వెలసిన శ్రీ శక్తి చాముండేశ్వరి అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శక్రవారం తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నుంచి సారెను తీసుకువెళ్లి సమర్పించారు. ప్రతి ఏటా దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి కల్యాణ వేంకటేశ్వరుని ఆలయం నుంచి సారెను తీసుకువెళ్లి సమర్పించడం ఆనవాయితీ. ఈ మేరకు ఆలయ వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్టువస్త్రాలు, పసుపు కుంకుమలతో కూడిన సారెను అమ్మవారికి తీసుకువెళ్లారు. ఇప్పటికే శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న క్రమంలో కంకణదారుడైన చెవిరెడ్డి ఆచారం ప్రకారం గ్రామ పొలిమేర్లు దాటడానికి వీలులేనందున గ్రామ శివార్ల వరకు సారెను తీసుకువచ్చారు. ఆపై అమ్మవారి ఆలయం వరకు చెవిరెడ్డి చిన్న కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సారెను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి ఆలయం వద్ద ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి సారె తీసుకువచ్చిన వారికి సాదరంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదా లను, పసుపు, కుంకుమలను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి కుటుంబీకులతో పాటు తుమ్మలగుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా సుమంగళి పూజలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం ఇరుగులం శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సుమంగళి పూజలు ఘనంగా నిర్వహించారు. శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త, ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు కుమార్ భక్తుల చేత సుమంగళి పూజలు చేయించారు. అంతకుమునుపు అమ్మవారికి వివిధ పుష్పాలతో అలంకరించి ఆభరణాలను తొడిగారు. దీంతో మీనాక్షి అలంకరణతో భక్తులకు అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ నేపథ్యంలో దాదాపు 50 మంది మహిళ భక్తులు ఆలయాన్ని సందర్శించి సుమంగళి పూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కుమార్ శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణాల మధ్య సుమంగళి పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. సుమంగళి పూజలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని చెల్దిగానిపల్లి సమీపంలో కుప్పం పలమనేరుకు జాతీయ రహదారి బూరుగుమాకన పల్లి గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రం నుంచి బొలెరో వాహనం పలమనేరు వైపుకు వెళుతుండగా బూరుగుమాకులపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని లో వస్తున్న గంగప్ప 62 ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న గంగప్ప తీవ్ర గాయాలతో రోడ్డు పై పడిపోయాడని గుర్తించిన స్థానికులు హుటాహుటిన 108 అంబులెన్సు ద్వారా ఆయనను కుప్పం పీఈఎస్ ఆసుపత్రికి ఆసుపత్రికి తరలించారు కాగా తీవ్ర రక్తస్రావం కావడంతో అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించరని సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను గుర్తించి, కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలుపుదాం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీజేపీ సభ్యత్వ నమోదులో తిరుపతి జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదామని ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప కోరారు. రేణిగుంట మండలంలో సభ్యత్వ నమోదు సమావేశం శుక్రవారం మండల అధ్యక్షురాలు తేజోవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సభ్యత్వ నమోదు గురించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి అసెంబ్లీని ప్రతిష్ఠాత్మక స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, మండల ఇంచార్జ్ లింగారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూజారి ప్రేమ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కండ్రిగ ఎతిందర్ రెడ్డి, రాజా రాయల్, యువమోర్చా అధ్యక్షులు వేణుగోపాల్, చీరాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం యల్లంపల్లె గిరిజన కాలనీలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆ గ్రామంలో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ కె.నారాయణ మాట్లాడుతూ... సమాజంలో ఆడబిడ్డలపై ఉండే వివక్ష, హింస, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి యేటా అక్టోబరు 11వ తేదీన అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహిస్తారన్నారు. ప్రతి బాలికకు ఆమె నేపథ్యం లేదా పరిస్థితితో సంబంధం లేకుండా, ఆరోగ్యసంరక్షణ, విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. బాలికలకు సాధికారత కల్పిస్తే తద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇక శ్రీకాళహస్తి మండల కో-ఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ... ఆడబిడ్డల ప్రాముఖ్యతను సమాజానికి చాటి చెప్పేందుకు బాలికలు తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి వారి ముందున్న సవాళ్లపై దృష్టి సారించి ముందుకు వెళ్లాలని కోరారు. శ్రీకాళహస్తి మండల ప్రగతి సిబ్బంది రామచంద్ర మాట్లాడుతూ... ప్రతి యేటా అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక థీమ్‌తో నిర్వహిస్తుంటారన్నారు. ఈ ఏడాదికి గాను భవిష్యత్ కోసం బాలికల విజన్ థీమ్‌తో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలకు సంబంధించిన స్ఫూర్తిదాయకమైన కథనాలను వీడియోలను అందరితో పంచుకొని సమాజంలో వారికి ఉన్నత స్థానం కల్పించవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిది అని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రగతి సిబ్బంది సర్పంచ్ వనమ్మ, అంగన్వాడీ కార్యకర్త పోలమ్మ, ఆశా వర్కర్ రెడ్డెమ్మ, సీబీవో, పీఆర్ఐ, గ్రామస్తులు పాల్గొన్నారు.

దసరా దెబ్బ ధరలు అబ్బ

సంతలో ఎగబడిన జనం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: దసరా పండుగ, పెరటాసి నెల (తిరవళ్ల శనివారం) రెండు పండుగలను పురస్కరించుకొని శుక్రవారం జరిగే వారపుసంత లో నిత్యవసర కొనుగోలు కోసం మండల ప్రజలు ఏగబడ్డారు. నిత్యవసరం దుకాణాలు తక్కువగా రావడంతో ఎక్కువ ప్రజానీకం విక్రయాలు కొనుగోలు చేశారు. పూట గడవాలంటే ఏదో ఒకటి కొనుగోలు చేయాలి, కొనుగోలు చేయక పోతే పూట గడవదు. కొనుగోలు చేద్దాం అనుకుంటే ధరలు ఆకాశంలో. ఒకటా రెండా ప్రతి నిత్యావసర వస్తువు ధరల పరిస్థితి అదే. ప్రస్తుతం మండలంలో మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇలాగే తయారైంది. బంతిపూలు కిలో సుమారు 350 రూపాయలు, గులాబీ 500 రూపాయలు, కొండెక్కిన టమాట ధరలు దిగి రావడం లేదు. పప్పులు, వేరుశనగలు, వంట నూనెలు, బియ్యం, గోధుమ పిండి, ఉల్లిగడ్డలు ఇతర కూరగాయల పరిస్థితి కూడా ఇదే. అనూహ్య వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రకృతి కోపాలు తోడై సామాన్యులను సంక్షోభం దిశగా నెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవల విజయవాడ పరిసర ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు బాగా దెబ్బ తినడంలో వ్యవసాయరంగం సంక్షోభంలో ఉండడం వలన దాదాపు ప్రతి నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలు కొనలేని స్థాయిలో ధరలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరుగుతాయనే వార్తలు సామాన్యుడిని కలవరపెడుతున్నాయి.చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న సామాన్యుల పరిస్థితి ఇలా ఉంటే పేద వారి పరిస్థితి మరింత దారుణంగా పరిస్థితులు నెలకొన్నాయి. కూటమి ప్రభుత్వం ప్రజలకు సబ్సిడీ కింద అందించే వెసులుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

సత్యవేడులో ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్ సీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం పెద్దిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ బెల్ట్ రమేష్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సిపి నాయకుల మధ్య సుశీల్ కుమార్ రెడ్డి కేక్ని కట్ చేసి పెద్దిరెడ్డి పుట్టినరోజు సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని వైఎస్ఆర్సిపి పార్టీకి పెద్ద దిక్కు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాలయ్య, పునీత్ కుమార్, రాబిన్, సర్పంచులు రవి రెడ్డి, శేఖర్, జయ, వైఎస్ఆర్సిపి నాయకులు మస్తానమ్మ, శ్యాం ప్రసాద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎంపీ రవి, పలని, చిన్నబ్బ మునిఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి ఆఫర్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సుజుకి షో రూంలో విజయదశమి ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని ఆ దుకాణ యజమాని పాడేటి రవి విజ్ఞప్తి చేశారు. విజయదశమి సందర్భంగా సుజికి షోరూం లో శుక్రవారం సుజుకి యాక్సెస్ 125 టు వీలర్ పై స్క్రాచ్ కార్డ్, లక్కీ డ్రా ఆఫర్ ద్వారా ద్విచక్ర వాహనాలను సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య చేతుల మీదుగా వినియోగదారులకు అందించారు. ఈ ఆఫర్లు ఈనెలాఖరు వరకు ఉంటాయని పాడేటి రవి తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నారా భువనేశ్వరి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర-రామకుప్పం: ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్ పర్సన్ చంద్రబాబు నాయుడి భార్య నారా భువనేశ్వరి ఈనెల 15న మండల పర్యటనను ప్రజా ప్రతినిధులు అధికారులు ఏర్పాట్లు, స్థలం పరిశీలించారు. శుక్రవారం మండల పరిధిలోని గాంధీనగర్, మొద్దులవంక గ్రామాల్లో పర్యటించి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారని టిడిపి నేతలు, కార్యకర్తలు, మహిళలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజుల పరిపాలన, ఇది మంచి ప్రభుత్వంపై ప్రజలతో ముఖాముఖితో మాట్లాడు తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఇన్చార్జి ఎస్ఐ నరేష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, సీతాపతి, చలపతి, చిన్నికృష్ణ, రామ్మూర్తి, విజయ్ కుమార్ రెడ్డి, ఆదిల్ బాషా, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి చెట్టు మనిషి పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: మానవతా వాదానికి మించిన సాహిత్య వాదం లేదని మానవతా వాదానికి పట్టం కట్టిన కవి త్యాగదుర్గం మౌని అని ప్రముఖ రచయిత తిరువాయపాటి రాజ గోపాల్ అన్నారు. శుక్రవారం ఉదయం కరకంబాడి రోడ్ స్టేట్ బ్యాంక్ కాలనీలోని వాకా ప్రసాద్ ఇంటి వద్ద నాయుని కృష్ణమూర్తి ప్రాంగణంలో డాక్టర్ మౌని కవితల సంపుటి ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ మనిషితనం మట్టిలోను, చెట్టులోను వుందని ప్రకృతికి దూరమైపోతున్న నేటి మనిషి తత్వాన్ని మౌని కవితల్లో హృద్యంగా ఆవిష్కరించారన్నారు. కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజ పుస్తక సమీక్ష చేస్తూ సాహిత్యానికి కొలమానం ప్రమాణం మనిషేనని జీవితం అన్నీ పార్శ్వాలను మౌని కవిత్వం దృశ్యమానం చేస్తుందన్నారు. అమ్మ తత్వాన్నే కవిత్వంలో నింపుకుని సాహిత్య ప్రస్థానం సాగిస్తున్నానని మౌని తన స్పందనను తెలియజేశారు. సభకు మన్నవ గంగాధర ప్రసాద్ అధ్యక్షత వహించగా, వాకా ప్రసాద్ వందన సమర్పణ చేశారు. తిరుపతి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభలో సంఘం గౌరవాధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదర నాయుడు, అధ్యక్షులు సాకం నాగరాజ, కార్యనిర్వాహక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కోశాధికారి ఏనుగు అంకమనాయుడు, సహాయ కార్యదర్శి యువశ్రీ మురళి, కార్యవర్గ సభ్యులు పేరూరు బాలసుబ్రమణ్యం, ఆర్.సి.కె. రాజు, డాక్టర్ నెమిలేట్కటి కిట్టన్న, వి.జయరాం ప్రసాద్, గాలి గుణశేఖర్ నాయుడు ఇంకా గజేంద్రరెడ్డి, మునిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: వేపంజేరి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం రథోత్సవం అధిరోహించగా నారాయణుడు పురవీధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీ కె.ఎస్ వాసు, అమృతవల్లి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం మధ్యాహ్నం, రాత్రి వేళ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయట్రస్టీ సతీమణి సుమిత్రా శ్రీధర్, ఆలయ మేనేజర్ వెంకటేష్ రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటా

రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగు మహిళా విభాగం నగరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాగరత్నం రెండవ కుమారుడు వై.వినీత్‌ను శుక్రవారం ముద్దుకృష్ణాపురంలోని ఆమె ఇంటికి వెళ్ళి ఆయన పరామర్శించారు .ప్రమాదంలో పాడైన ద్విచక్ర వాహనానికి మరమ్మతులు చేయిస్తానని తెలిపారు. ప్రమాదంలో గాయాలైనందున చికిత్సకు కూడా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాగరత్నం మాట్లాడుతూ తన పెద్ద కుమారుడు కౌశిక్ డిగ్రీ చదివి నిరుద్యోగిగా వున్నారని, ఉపాధి కల్పించాలని విజయ్ బాబును కోరారు. దీనికి స్పందించిన విజయ్ బాబు ఆమె కుమారుడికి ఖచ్చితంగా ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఎవరైనా సమస్యతో తన వద్దకు వస్తే తాను వాటి పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర మంగళం ఎంపీటీసీ శ్రీ బాలాజీ నాయుడు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇ.రవి నాయుడు, ఎక్స్ ఎంపీటీసీ పాండురంగయ్య, ఇంకా నాయకులు దాసరి విజయ్ చౌదరి, హెచ్ సుబ్రమణ్యం, అరవ ప్రకాష్, పరందామయ్య, సారథి, కుమార్ రెడ్డి, పోతుగుంట రమేష్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణవనం మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకేష్ కిరణ్ వారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రత్యేక పూజలు 501 టెంకాయలు ముక్కు బండ్లు చెల్లించారు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రివర్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు స్వామి వారి స్వామి వారి వద్ద అభిషేకం పూజలు చేపట్టారు. ఆయన నిండు నూరేళ్లుగా మాలాంటి నాయకుల కార్యకర్తలకి రాష్ట్ర ప్రజలకు ఆయన అభిమానులకు మరి ఎన్నో సేవలు అందించాలని కోరారు. అనంతరం ప్రతి ఒక్కరికి పేదవారికి భోజనాలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నా దొరై, మాజీ సర్పంచులు పీజీ బాబు, అశోక్, మురళి, రజిని, చీరాలయ్య, నాగూర్, తిరువంగడం గోపి, మూర్తి, పెద్దబ్బ, హేమచంద్ర రెడ్డి, మునికృష్ణ, షణ్ముగం, గుణశేఖర్, అన్నమలై దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్దిని అవతారంలో బంగారమ్మ

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలోని శ్రీ బంగారమ్మ ఆలయంలో విజయదశమి నవరాత్రుల ఉత్సవములు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 9వ రోజు మహిషాసుర మర్దిని అవతారంలో శ్రీ బంగారమ్మ భక్తులకు దర్శన భాగ్యం ఇచ్చారు. అంతకు మునుపు ఆలయ అర్చకులు వివిధ పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయ దారులుగా కే.ఎం. కావేరి పురుషోత్తం మొదలి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ అధ్యక్షులు కే.ప్రసాద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: ఆటో డ్రైవర్స్ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు డిమాండ్ చేశారు. చిత్తూరు ఆటో డ్రైవర్స్ యూనియన్ పార్టీ శాఖ సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో డి రవి అధ్యక్షతన జరిగింది ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం విజయ కుమార్ పార్టీ శాఖ సమావేశ ముఖ్య ఉద్దేశాన్ని అజెండా వివరాలను పార్టీ సభ్యులకు తెలియజేశారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ పార్టీ సభ్యుల పని విధానాలను వివరించారు ,పార్టీ సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్క ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ తన బాధ్యతగా ప్రజా సమస్యల పైన పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు ,ప్రతి పార్టీ సభ్యుడు ఆటో డ్రైవర్ల యూనియన్ లో పార్టీ సభ్యత్వాన్ని పెంపుదల చేయటానికి తన వంతు కృషిచేయాలని ,అసాంఘిక చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అమలు చేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు వలె ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో ఏఐటియుసి నగర కార్యదర్శి దాసరి చంద్ర ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే రమాదేవి ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎం విజయ కుమార్, డి.రవి పి.రఘు, ఎస్.ప్రకాష్, విజయ చందర్, బాబు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు యూనియన్ పార్టీ శాఖ సమావేశం ఏఐటీయూసీ కార్యాలయంలో డి.రవి అధ్యక్షతన జరిగింది. ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం విజయ కుమార్ పార్టీ శాఖ సమావేశ ముఖ్య ఉద్దేశాన్ని అజెండా వివరాలను పార్టీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు మాట్లాడుతూ పార్టీ సభ్యుల పని విధానాలను వివరించారు ,పార్టీ సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్క ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూ తన బాధ్యతగా ప్రజా సమస్యల పైన పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ప్రతి పార్టీ సభ్యుడు ఆటో డ్రైవర్ల యూనియన్‌లో పార్టీ సభ్యత్వాన్ని పెంపుదల చేయటానికి తన వంతు కృషిచేయాలని, అసాంఘిక చర్యలకు పాల్పడుతున్న వారి పట్ల ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అమలు చేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు వలె ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐటియుసి నగర కార్యదర్శి దాసరి చంద్ర ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే రమాదేవి ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎం.విజయ కుమార్, డి.రవి, పి.రఘు, ఎస్ ప్రకాష్, విజయ చందర్, బాబు, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట పంచాయతీ నూతన కార్యదర్శిగా పిఎన్ మనీ

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా పి ఎన్ మని శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన రేణిగుంట గ్రామ పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా పని చేసి ఇప్పుడు ఈ పంచాయతీలో కార్యదర్శిగా రావడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈయనకు సర్పంచ్ నగేశం, పంచాయతీ అధికారులు మొదలగువారు స్వాగతం పలికారు.

విద్యార్థులు ఏకాగ్రతతో ఉండాలి

విశాలాంధ్ర-ఏర్పేడు: విద్యార్థులు ఎల్లప్పుడు ఏకాగ్రతతో ఉండాలని రాజుల పాలెం రామకృష్ణ ఆశ్రమ వ్యవస్థాపకులు గోపి మాస్టారు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా రాజుల పాలెం రామకృష్ణ ఆశ్రమంలో భగవద్గీత శిక్షణ తరగతులను తొమ్మిది రోజులపాటు విద్యార్థులకు ఏర్పాటు చేశామన్నారు. తొమ్మిది రోజులపాటు జరగని ఈ శిక్షణ కార్యక్రమంలో పంగూరు, రాజుల పాలెం, ఏర్పేడు, శ్రీకాళహస్తి నుంచి విద్యార్థులు ఈ భగవద్గీత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు అని పేర్కొన్నారు. తొమ్మిది రోజులు పాటు జరిగిన ఈ భగవద్గీత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగింపు పలికామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు అందరితో ఈరోజు సహా పంక్తి భోజనాలు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం భక్తులు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై సస్పెన్షన్ తొలగించాలని పూజలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు ఎమ్మెల్యే వచ్చిన ఆరోపణపై పార్టీ సస్పెన్స్ ఎత్తివేయాలని దళిత నాయకుడు కారణి హరిబాబు శుక్రవారం నీర్పాకోట గ్రామంలో ఉన్న చెంగాలమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. ఆయనపై వచ్చినటువంటి నిందలు తొలగి పోవాలని దేవుని కోరుకున్నాడు. ఆయన పదవికి వచ్చిన కళంకం తొలగిపోయి రాజకీయ జీవితంలో మన్ననలు పొందుకోవాలని ఆయన వేడుకున్నాడు.

పేదలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని రాజీవ్ నగర్ గిరిజన కాలనీలో విజయదశమి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం పేదలకు చీరలు పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, బొజ్జల అనికారెడ్డి పేద మహిళలకు ఈ చీరలు అందజేశారు. పండుగ వేళ పేదలకు తమవంతు సహకారం అందివ్వాలనే ఆశయంతో ఈ సేవా కార్యక్రమం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని రైల్వే క్వార్టర్స్ సమీపంలోని గుర్తు తెలియని మృత దేహం లభ్యమైంది. గూడూరు ఒకటవ పట్టణ సీఐ. శేఖర్ బాబు కథనం మేరకు ఇతని వయసు సుమారు 55 నుండి 60 సంవత్సరాల వరకు ఉంటుందని తెలిపారు. ఇతను బ్లూ కలర్ చొక్కా, లుంగీ ధరించి ఉన్నాడు అని తెలిపారు. చెట్టుకు ఊరి వేసుకొని మృతి చెందాడు అని తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మన్నారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదు అని తెలిపారు.

ఘనంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచెర్ల: రాష్ట్ర మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను రొంపిచెర్ల మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మోటమల్లెల గ్రామపంచాయతీలోని పెండ్లికనం వద్ద ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పుట్టినరోజు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సలీం భాషా మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సహకారంతో మండలాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయన అడుగుజాడల్లో నడుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రెడ్డీశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కోటా వెంకటరమణ, కరీముల్లా, సైఫుల్ల ఖాన్, హరికృష్ణ రెడ్డి, కమలాకర్ రెడ్డి, మదనమోహన తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు పట్టణం పాతపేటలో శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. బి.మునీంద్ర రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ వి.యం. రత్నమ్మ, ఎం హరికృష్ణ, జి.వాసు కొండమ్మ, ఆర్.మొగిలప్ప, రైల్వే మునిరత్నం శ్రీరాములు ఉభయదారులుగా వ్యవహరించారు. స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శుక్రవారం రాహుకాలంలో జరిపిన ప్రత్యేక పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కడుపునొప్పి తాళలేక ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని బొమ్మరాజు పల్లి గ్రామంలో గురువారం రాత్రి ఓ వ్యక్తి కడుపునొప్పి తాళలేక చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది పెద్దపంజాణి పోలీసుల కథనం మేరకు పెద్దపంజాణి మండలం బొమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమారుడు చంద్రశేఖర్ (40) గత కొంతకాలంగా కడుపు నొప్పితో అనారోగ్య కారణంగా బాధపడుతూ ఉండేవాడు ఇతనికి భార్య లక్ష్మీదేవమ్మ ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. గురువారం రాత్రి అందరూ కలిసి భోజనం చేసిన తర్వాత పడుకున్నారు. చంద్రశేఖర్ అర్ధరాత్రి కడుపునొప్పి తీవ్రమవడంతో తాళలేక గ్రామ సమీపంలోని మామిడి తోటలోకి వెళ్లి మామిడి చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు కుటుంబ సభ్యులు గ్రామంలో వెతికి మామిడి తోటలో వెళ్లి చూడగా చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించారు పెద్దపంజాణి పోలీసులకు మృతిని భార్య లక్ష్మీదేవి అమ్మ సమాచారం అందించగా పెద్దపంజాణి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ భవన స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్ర

-ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక ఆరోపణ

విశాలాంధ్ర-రేణిగుంట: తారకరామా నగర్ లో 2018లో అంబేద్కర్ భవనానికి కేటాయించిన 30 సెంట్లు భూమిని కబ్జా చేసేందుకు ప్రస్తుత టిడిపి నాయకులు కుట్ర పన్నుతున్నారని రేణిగుంట మండల ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక సభ్యులు ఆరోపిస్తున్నారు. రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారక రామ నగర్ లో రెండు రోజుల క్రితం సమత సైనిదళ్ రాయలసీమ కోఆర్డినేటర్ రెడ్డప్ప టిడిపి నాయకుల మధ్య జరిగిన అంబేద్కర్ భవన స్థల వివాదంలో టిడిపి నాయకులు దళితులపై దాడి చేశారని రేణిగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని నిరసిస్తూ శుక్రవారం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం ముందు రేణిగుంట మండల ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. టిడిపి నాయకులపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసును నమోదు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ భవన నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం చర్చించారు. ఈ సందర్భంగా రెడ్డప్ప మాట్లాడుతూ 2018 లో అప్పటి ఎమ్మెల్యే గోపాలకృష్ణారెడ్డి ని అంబేద్కర్ భవనం కావాలని అందరూ దళిత నాయకులంతా కలసి అడిగామని అందుకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే ఎమ్మార్వో తో మాట్లాడి 30 సెంట్లు భూమిని అంబేద్కర్ భవనం నిర్మాణానికి కేటాయించారని అన్నారు. అప్పటినుంచి ఆ స్థలాన్ని ఎవరు కబ్జా చేయకుండా కాపు కాస్తున్నామని తెలిపారు. స్థానిక టిడిపి నాయకుడు బుజ్జి నాయుడు బాలాజీ తదితరులు ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి చేపట్టిన పనులను టిడిపి నాయకులు వచ్చి తనపై దాడి చేశారని ఆ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు కొత్తగా మహిళ భవనం నిర్మిస్తామంటూ స్థానికంగా తన అనుచరులను పెట్టుకొని తనపై దుర్భాషలాడారని ఎటువంటి పరిస్థితుల్లో ఆ స్థలంలో అంబేద్కర్ భవనం తప్ప ఇంకేటువంటి భవనాలు నిర్మాణానికి ఒప్పుకోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసిరాజన్, ఐజయ్య, మధు, మురళి,చలపతి, సెల్వ రాజు, ఆంటోని, మురగయ్య, కంజాక్షి కుమార్, మునిరత్నం, కస్తూరి, వాణికుమారి తదితర మహిళలు ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

కుప్పకూలిన శిథిలావస్థకు చేరిన పాఠశాల

విశాలాంధ్ర-పాలసముద్రం: మండలంలో మరమ్మతులకు గురై శిథిలావస్థకు చేరిన ఓ పాఠశాల భవనం ఉన్నట్టుండి కుప్పకూలి పోయింది. ఈ వార్తతో ఆ గ్రామ ప్రజలు నిలువునా భయంతో వణికిపోయారు. అదృష్ట వశాత్తు దసరా సెలవులు కావడంతో పాఠశాల భవనంలో ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండలంలో పాలసముద్రం పంచాయతీ శ్రీబొమ్మరాజు పురంలో పాఠశాలకు రెండు గదులు ఉన్నాయి. ఓ గది శిథిలావస్థకు చేరడంతో మరొక దాంట్లో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం శ్లాబ్ కూలిపోయింది. సెలవు రోజుల్లో సైతం చిన్నారులు ఇక్కడ ఆడుకుంటుంటారు. ఘటన సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమా దం తప్పింది. గతంలో 20 మంది చదువుతుండగా భవనాల పరిస్థితి చూసి వేరే పాఠశాలలో చేరిపోయారు. ప్రస్తుతం ఇక్కడ 8 మంది చదువుతున్నారు.విద్య పట్ల విద్యార్థులకు ఏ ప్రభుత్వం వచ్చిన నాణ్యమైన వసతి కల్పించి సక్రమంగా విద్య చెప్పాలని. ఇలాంటి పాఠశాలలో పిల్లల్ని వేసి ఉంటే ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని. అందుకే తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలు వేయడం జరుగుతుందని. ఇప్పటికైనా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు మండలంలో ప్రతి పాఠశాలను పరిశీలించి విద్య పట్ల చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.

శ్రీ నాగవల్లి అలంకరణలో మారెమ్మ అమ్మవారు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలంలోని శ్రీ రామ పురం గ్రామంలో వెలసిన శ్రీ గ్రామ దేవత శ్రీ మారెమ్మ దేవి ఎనిమిదవ రోజు శరణ నవరాత్రి భాగంగా అమ్మవారికి విశేష పంచామృత అభిషేక విశేష అలంకరణ మరియు శ్రీ నాగవల్లి అలంకరణలో అంగరంగ వైభవంగా గ్రామ స్తులు భక్తాదులు అలంకరణ పూజలు నిర్వహించారు. భక్తాదులు అమ్మవారి పూజలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీసరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 9వ రోజు శుక్రవారం శ్రీసరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా ఆలయ కార్య నిర్వహణ అధికారిని, అర్చకులు, సిబ్బంది వ్యవహరించారు. సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు అక్టోబర్ మూడవ తేదీ నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆలయ అర్చకులు కార్తికేసన్ బృందం శ్రీమరగదాంబికా అమ్మవారికి అభిషేకం, యాగశాల మండపం నందు హెూమం, వేదపారాయణం, కుంకుమ పూజలు చేశారు. అనంతరం సాయంత్రము శ్రీమరగతాంబిక అమ్మవారికి పంచామృతములతో మహాభిషేకం, ధూపదీప నైవేద్యములతో మహాదీపారాధన కార్యక్రమం జరిగింది. తదనంతరం ఆలయ ఈవో లత పర్యవేక్షణలో ప్రదోష మండపం నందు అమ్మవారి ఉత్సవమూర్తికి వివిధ రకాల పుష్పములు, ఆభరణములతో అలంకరించి లలితా సహస్రనామార్చనలు, ఊంజల్ సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారిణి లతను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దళితులపై దాడి చేస్తే ఊరుకోం

విశాలాంధ్ర-తిరుపతి: కుల అహంకారం కళ్ళుకెక్కి దళితులపై దాడి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు డి.వి. మునిరత్నం, శివన్న హెచ్చరించారు. పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం శుక్రవారం తమ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీకోట మండలం, నిర్నిపల్లి పంచాయితీ మిట్టూరు దళితులపై అదే గ్రామానికి చెందిన అగ్రకుల అహంకారి వారి కుటుంబ సభ్యులు మూకుమ్మడిగా దాడిలో దళితులకు తల పగలగొట్టి, చేయి విరిసిన దుర్మార్గులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 2020 నుండి దళిత కుటుంబం పై పగ పట్టిన విష పురుగు అధికారం రాగానే కోరలు వచ్చి కాటు వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత మహిళల అని చూడకుండా అగ్ర కులస్తులు ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి తిట్టడం దుర్మార్గమన్నారు. ఇన్ని చేసినా బాధితులు ఫిర్యాదు చేస్తే పోలీసులు నామమాత్రం కేసు నమోదు చేయడం, దళితులను తల పగలగొట్టి, చేయి విరిసిన వారి ఫిర్యాదుపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం సబబు కాదన్నారు. అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ప్రజలపై పెత్తనం చెలాయించే ఇలాంటి ప్రజా వ్యతిరేకులకు ప్రజలే సరైన గుటుపాఠం చెప్పాలని కోరారు. పార్థసారథి, డి.సుబ్రహ్మణ్యం, గుర్రం సుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ ఇప్పటికైనా పోలీస్ అధికారులు ఈ విషయంలో నిష్పక్షపాతంగా పరిశీలన చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. లేని పక్షములో ప్రజా సంఘాలు బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, ఆనంద, భూదేవి, సరస్వతి, లక్ష్మి, నాగార్జున, మునిరత్నం, బోయకొండ తదితరులు పాల్గొన్నారు.

పురవీధుల్లో ఊరేగిన రాజరాజేశ్వరి అమ్మవారు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం మేజర్ పం చాయతీ రాజ బంధువుల వీధుల వెలసిన శ్రీ రాజ రాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతిరిచి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మంజునాథ్ వర్మ, జయంతి రాజు, పద్మనాభ రాజు, మురళీకృష్ణ వర్మ, శేఖర్, బంగారయ్య చిరంజీవి, కృష్ణ, చరణ్, రాజశేఖర్, రోహిత్, కార్తిక్, రవి, మహేష్, అయ్యప్ప, విశ్వనాథ్ వర్మ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన మద్యం టెండర్లు

విశాలాంధ్ర-గూడూరు: ఆంధ్ర ప్రదేశ్ నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రైవేట్ మద్యం షాపుల ఏర్పాటుకు ధరఖాస్తులు ఆహ్వానించారు. దీనితో శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకు గడువు ఇచ్చారు. దీనితో గూడూరు మున్సిపాలిటీ పరిధిలో 12 షాపులకుగాను 146 ధరఖాస్తులు, చిల్లకూరు మండలంలో 6 షాప్ లకు గాను 54 ధర ఖాస్తులు వచ్చాయి అని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సి. ఐ.కరీమా బేగం పత్రిక ప్రకటనలో తెలిపారు.200 దరఖాస్తులకుగాను 4 కోట్ల రూపాయలు రావడం జరిగిందన్నారు.

కలివేలమ్మను దర్శించుకున్న జనసైనికులు

విశాలాంధ్ర-వెంకటగిరి: స్థానిక వెంకటగిరి శక్తి స్వరూపిణి కలివేలమ్మకి దసరా సందర్భముగా అమ్మవారిని దర్శించుకున్నారు జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి అయినటువంటి పవన్ కళ్యాణ్ అన్నివేళలా ఆయనకి అండ ఉండాలని కలివేలమ్మను జనసైనికులు వీర మహిళలు నాయకులు కోరడమైనది ఈ కార్యక్రమానికి కలువాయి మండలం నుంచి మాలే హరిప్రసాద్ సురేశరాపూర్ నుంచి జెల్లీ రాజేష్ బాలాయపల్లి మండలం నుంచి పగడాల వెంకటరమణ మరియు స్థానిక జనసేన నాయకులు విజయ్ కుమార్ తిరుపాలు రేవతి తులసీదాసు రవీంద్ర మొదలగువారు మరియుకాపు సంఘ నాయకులు మరియు జనసైనికులు అందరూ హాజరై శ్రీ కలివేలమ్మ తల్లిని దర్శించుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా నమస్కారములు చేసుకోవడమైనది

పండుగలు సంబరాల్లో విషాదం

గొడవను ఆపుదామని వెళ్లిన వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: గ్రామస్తులందరూ కలసి పండుగ సంబరాలలో ఉండగా ఉన్నట్టుండి పండుగ వాతావరణం కాస్త ఓ వ్యక్తి మృతి చెందడంతో విషాదఛాయలు నెలకొన్నాయి. వివరాల్లో వెళితే మండల కేంద్రమైన పెద్దపంజాణిలో గురువారం దుర్గమ్మ దేవరలు జరుపుకుంటున్నారు. సాయంత్రం గ్రామంలోని రామాలయం వద్ద ఏర్పడిన పూజ ఏ విధంగా నిర్వహించాలి అని జరిగిన వాదనలో బీకలదిన్నె పల్లి గ్రామానికి చెందిన వాసు కు పంజాని గ్రామానికి చెందిన వరప్రసాద్ కు చిన్న గొడవ జరిగింది దీంతో ఆగ్రహించిన వాసు తన వెంట వెంకటాచలపతి, మురళీమోహన్ తదితరులను పిలుచుకొని వచ్చి గొడవ పడడంతో వెంకటరమణ (65) గొడవ ఆపడానికి ప్రయత్నించడంతో వారు వెంకటరమణ పై దాడి చేయగా తాను అక్కడ అక్కడే కుప్పకూలిపోయారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు నిర్ధారించినారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సహదేవి తెలిపారు.

వైభవం.. శ్రీకల్యాణ వెంకన్న రథోత్సవం..

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు శుక్రవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు బ్రహ్మరథంపై ఊరేగారు. గోవింద నామస్మరణలతో బ్రహ్మరథాన్ని భక్తులు ముందుకు లాగుతుండగా స్వామి, అమ్మవార్లు అభయ హస్తంతో దీవెనలను అందించారు. ఆలయం నుంచి బయలుదేరిన బ్రహ్మరథానికి ఉప్పు, మిరియాలు చల్లుతూ భక్తులు కర్పూర హారతులతో స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవారి రథోత్సవం ముందు వృషభాలు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా కళాకారులు, చెక్క భజనలు, కేరళ వాయిద్యాలు, కళాకారుల దేవతా రూపాలతో శోభాయమానంగా సాగింది. ప్రధాన ఆలయం నుంచి ఉదయం 7గంటలకు బయలుదేరి స్వామి వారి బ్రహ్మరథం 11.30 గంటలకు తిరిగి ఆలయం వద్దకు చేరుకుంది. సుమారు 4.30 గంటల పాటు స్వామి వారి బ్రహ్మరథం గ్రామంలోని పురవీధుల్లో తిరుగుతూ భక్తుల నుంచి పూజలు అందుకుంది.

అశ్వవాహనంపై కల్కి అవతారం: శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు అశ్వవాహనంపై కల్కి అవతారంలో శుక్రవారం రాత్రి భక్తులకు దర్శనమిచ్చారు. కలియుగంలో దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు స్వామి వారు కల్కి అవతారం ధరించి అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులను పాప విముక్తులను చేశారు. ఈ వాహన సేవల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో పాటు గ్రామస్తులు తరలివచ్చారు.

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండల కేంద్రమైన చౌడేపల్లిలో శుక్రవారం మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు స్థానిక కమల ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు అనంతరం ఆలయం ముందు భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు అనంతరం అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు సమకాలీన రాజకీయాలకు ఆదర్శనీయుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని పలువురు కొనియాడారు అనంతరం ఆయన సేవలను గుర్తుతెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు నడింపల్లి దామోదర్ రాజు రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ మాజీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్ మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మాజీ సభ్యుడు పవన్ రాయల్ జిల్లా సేవా కార్యదర్శి హరీష్ రాయల్ చౌడేపల్లి సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ ఉపసర్పంచ్ అల్తాఫ్ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి కరణం వారి పల్లి గిరి షఫీ షంషీర్ లక్ష్మీ నరసయ్య కృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసి సుబ్రహ్మణ్యం ఎంపిటిసి తొండా శ్రీరాములు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

24న హైదరాబాద్లో జరిగే పోటీలకు చిన్నారులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: హైదరాబాద్లో ఈ నెల 24 తేదీన ఇద్దరు చిన్నారులు (కే.రాజేష్ కుమార్, కే.ఉమేష్ కుమార్) 300కి.మి బ్యాక్ స్కేటింగ్ అండ్ మల్టీటాస్క్ ప్రపంచ రికార్డ్ సాధించ డానికి గత 10 నెలలుగా పుత్తూరు కు చెందిన టాలెంట్ స్కేటింగ్ అకాడమి చీఫ్ కోచ్ మిస్టర్ జి.ప్రతాప్ అసిస్టెంట్ కోచ్ బి .శ్రావణి దగ్గర శిక్షణ తీసకుంటున్నారు. ప్రతి రోజు ఈ ఇద్దరు చిన్నారులు రోడ్ ప్రాక్టీస్ కోసం దాదాపు 80 కి.మీ. బ్యాక్ స్కేటింగ్ చేస్తూ 3.3 క్యూబ్ ని సెట్ చేస్తూ మువ్వన్నెల జెండాను చేత పట్టి వారి శిక్షణను కొనసాగిస్తారు. ప్రతీ రోజు పలు దారులలో చెన్నై, కార్వేటినగరం, తిరుపతి దారులలో వారి కఠినమైన శిక్షణ పొందుతారు. ఈ ఇద్దరు చిన్నారులు హైదరాబాద్ నుంచి పుత్తూరు స్కేటింగ్ రింక్‌కి రావడానికి కారణం ఎక్కడ లేని విధంగా అద్భుతమైన శిక్షణ మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వడంలో పుత్తూరు టాలెంట్ లెంట్ స్కేటింగ్ రింక్ మొదటి స్థానంలో ఉంది. ఈ నెల 24న హైరాబాద్ (రామోజీ ఫిల్మ్ సిటీ) నుంచి చౌటుప్పల్, నక్రేకల్, ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ మీదుగా భద్రాచలం వరకు ఈ 300 కి.మీ. ఈ బ్యాక్ స్కేటింగ్ ప్రపంచ రికార్డ్ కొనసాగుతుంది. ఈ రికార్డ్ అందించడాకి ముఖ్య అతిథిగా తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు బట్టి విక్రమ విచ్చేయనున్నారు.

దుర్గాదేవిగా అల్లి యల్లమ్మ తల్లి

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలో కొలువైన శ్రీ అల్లి ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో దసరా మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు బుధ వారం దుర్గా దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం మూలవిరాట్ అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో ఆలయ అర్చకులు ఆనందస్వామి ఆధ్వర్యంలో కలవకుంట సుబ్రహ్మణ్యం శెట్టి కస్తూరి కుటుంబ సభ్యుల ఉభయ దారులుగా ప్రత్యేక అభిషేకం నిర్వహించి, సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని సరస్వతి దేవి అవతారంలో పల్లకి యువకులు గ్రామస్తులు తమ భుజాలపై మోస్తూ, పంబవాయిద్యాలతో ఆలయ మాడవీధులలో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం దాదాపు 500 మందికి మురళి బాబు విజయ బాబు అశ్విత్ జశ్విత్ కుటుంబ సభ్యులు ఉభయ దారులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు పార్థసారధి రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు గుణశేఖర్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్ గ్రామస్తులు యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నైనేరమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని డిఎం పురం పంచాయతీ దేరాకండిగాలో వెలసి ఉన్న నైనేరమ్మ ఆలయంలో అర్చకులు ఏలుమలై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహిషా సుర మరదలి దేవి అవతారంలో నైనేరమ్మకు అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. ఉభయ దారులుగా ప్రమీల గుత్తి బొబ్బిలి వ్యవహరించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఊంజల సేవ నిర్వహించారు. చుట్టు ప్రక్కల 10 గ్రామాల నుండి భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ఆనంద్ గీత బొబ్బిలి రెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్ర జన్మదిన రెడ్డి వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఘనంగా పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలను ఎంపీపీ లతాబాలాజీ ఆధ్వర్యంలో రాస్ వృద్ధాశ్రమం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వృద్ధులు తల్లితండ్రులతో సమానంగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. అలాగే మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోవిందా రాజు, గోపి, ధనశేఖర్, సాయి, రత్నం రెడ్డి, పర్యవేక్షకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్దిని అవతారమెత్తిన బోయకొండ గంగమ్మ

విశాలాంధ్ర-చౌడేపల్లి: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవ కార్యక్రమంలో ఎనిమిదవ రోజున అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించారు ప్రమీల అయ్యప్పన్, ములబాగలు వాణి నరేశ్ కుమార్, పలమనేరు లలితమ్మ రవీంద్రనాధ శర్మ, పూలంపేట లక్ష్మి ప్రియ గోవర్ధన్, హిందూపూర్ శృతి దిలీప్ చంద్ర రెడ్డి, పుంగనూరు రమాదేవి వెంకట్రమణ రాజు, పీలేరు వారు, లక్ష్మి గౌతమ్, మదనపల్లి భాగ్య లక్ష్మి బాలాజి, బెంగళూరు ధనలక్ష్మి శివకుమార్, పుంగనూరు సరస్వతి నరసింహ మూర్తి, బెంగళూరు వనజా రెడ్డి చిన్నప రెడ్డి, బెంగళూరు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హోమము, చండీ హోమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.

అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరా జులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలా టాలు, జీయ్యంగార్లు వేదమంత్రా లతో స్వామివారిని కీర్తిస్తుండగా, మం గళవాయిద్యాల నడుమ స్వామి వారి వాహ నసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహా రతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకు న్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రా లుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరో హించిన పరమాత్మ ఇంద్రియాలను నియ మించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజే సింది. స్వామి అశ్వవాహ నాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్త నాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా, బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు స్వామిపుష్కరిణిలో స్నపన తిరుమం జనం, చక్రస్నానం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు ధ్వజావ రోహణం జరుగనుంది. ఈ కార్య క్రమంలో తిరుమల పెద్దజీయ ర్స్వామి, చిన్నజీయర్స్వామి, టీటీడీ ఈవో జె. శ్యామల రావు ఆదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలుగౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నార.

ప్రతి రోజూ గరుడ సేవగా భావించి

అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులకు సేవలు అందించాలి

- అధికారులకు దిశా నిర్దేశం చేసిన టీటీడీ ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ప్రతి రోజూ గరుడ సేవగా భావించి అత్యంత భక్తి శ్రద్ధలతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని టీటీడీ ఈవో జె శ్యామలరావు అన్నారు. తిరుమలలోని బ్రహ్మోత్సవం సెల్‌లో శుక్రవారం ఉదయం అక్టోబరు 12న జరగనున్న చక్రస్నానం ఏర్పాట్లపై ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఏర్పాట్లపై చర్చిస్తూ, చివరి రోజు కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఉద్యోగులను కోరారు. పుష్కరిణిలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత మెరుగ్గా ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. శనివారం చక్రస్నానం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా పుణ్యస్నానాలు ఆచరించాలని, ఆరోగ్య (పారిశుద్ధ్యం), వైద్య, విజిలెన్స్ విభాగాలు మరిం త చురుగ్గా పనిచేయాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. పుష్కరిణి సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నందున క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో పోలీసులతో సమన్వయం చేసుకొని పని చేయాలని సివిఎస్‌ఓను ఈవో ఆదేశించారు. అనంతరం అదనపు ఈవో మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విభాగం ఇప్పటికే పుష్కరిణి, పరిసర ప్రాంతాలలో సమాచార బోర్డులు ఏర్పాటు చేసిందని, పుష్కరిణి లోపల స్థలం పరిమితంగా ఉండడంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది మరింత జాగ్రత్తగా విధులను నిర్వహించాలని సూచించారు. పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్లు సివిఎస్వో శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజయానికి ప్రతీక దసరా పండుగ

- జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన అధికారులు ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర-చిత్తూరు : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయ దశమి. అదే స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ విజయాలు సాధించాలని ఆ దుర్గా దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి నిండు గా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో సిరిసంపదలతో తుల తూగాలని కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి డిఆర్ఓ బి పుల్లయ్య , చిత్తూరు ఎంపీ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ ఆరిమాని గంగమ్మ అమ్మవారికి సారె సమర్పించిన చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడీ నెల్లూరు నియోజకవర్గం, యస్.ఆర్.పురం మండలం,ఆరిమాకుల పల్లె, తయ్యూరు పాయికట్టులో వెలసిన , వెలసిన శ్రీ ఆరిమాని గంగమ్మ అమ్మవారికి శుక్రవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సారె సమర్పించారు. శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రతి ఏటా జీడీ నెల్లూరు నియోజకవర్గం, యస్.ఆర్.పురం మండలం,ఆరిమాకుల పల్లె, తయ్యూరు పాయికట్టులో వెలసిన శ్రీ ఆరిమాని గంగమ్మ అమ్మవారికి కొలువు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా ఎంపి శ్రీ ఆరిమాని గంగమ్మ అమ్మవారి సేవలో తరించారు.

బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన

వైద్యులపై ఎంపీ ఆగ్రహం

- ఎస్ఆర్ పురం పిహెచ్‌సి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ
- తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పని హెచ్చరిక

విశాలాంధ్ర - కార్వేటినగరం : చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్ఆర్ పురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆరిమాకుల పల్లెలోని పీ హెచ్ సి సెంటర్ను తనిఖీ చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకున్న పరిస్థితుల పై మండిపడ్డారు. అక్కడ వైద్యులు బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టికను, అలాగే ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అదే సమయంలో పీ.హెచ్.సి సెంటర్లో పారిశుధ్యం లోప భూష్టంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించే సమయంలో అక్కడ వైద్యాధికారులు, వైద్యులు విధుల్లో లేకపోవడాన్ని ప్రసాదరావు తప్పుపట్టారు. వైద్యులు, వైద్యాధికారులు తమ తీరును మార్చుకోకపోతే శాఖపరమైన చర్యలకు ఆదేశించాల్సి వస్తుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హెచ్చరించారు. అనంతరం ఎస్ ఆర్ పురం మండలంలోని ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రాన్ని కూడా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తనిఖీ చేశారు. అక్కడ వైద్యాధికారులు, వైద్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను చిత్తూరు ఎంపి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ప్రసాదరావు సానుకూలంగా స్పందించారు. ఆసుపత్రిల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు వసతి సౌకర్యాలను కూడా కల్పించేందుకు ప్రభుత్వం ముందుం టుందని, దీన్ని వైద్య అధికారాలు సద్వినియోగం చేసి ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేయాలని, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీ సూచించారుచిత్తూరు జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, ఎస్.ఆర్ పురం మండలాధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంధమనేని రాజశేఖర్ నాయుడు, కార్వేటినగరం మండలాధ్యక్షుడు చంగల్రా రాయ యాదవ్,పెనుమూరు మండలాధ్యక్షుడు రుద్రప్ప నాయుడు, పాలసముద్రం టిడిపి మండలాధ్యక్షుడు రాజేంద్రన్, జిడి నెల్లూరు మాజీ మండల అధ్యక్షులు దేవసుందరం, కార్వేటినగరం మాజీ మండలాధ్యక్షులు జనార్దన్ రాజు, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు నరేష్ గంధమనేని, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు,నియోజకవర్గం టీడీపీ నాయకులు హిమాచలపతి రెడ్డి, టిడిపి సీనియర్ నేత, విశ్రాంత ఎస్పీ చిన్న స్వామి, జనార్దన్ రెడ్డి, వాసు నాయుడు, మోహన్ నాయుడు, ధనంజ నాయుడు, మాధవ నాయుడు, జీవన్ రెడ్డి, సిద్దయ్య శెట్టి,చంద్రా రెడ్డి, త్యాగరాజ నాయుడు,జలంధర్ నాయుడు, ధనుంజయ నాయుడు, బాలాజీ నాయుడు,సూరి రెడ్డి, శ్రీధర్ యాదవ్, హేమాద్రి యాదవ్, నిరంజన్ రెడ్డి, శ్రీహరి,గుండయ్య, కుమార్, నాగరాజు, వెంకటాచలం, సునీల్, సౌందర్య రాజు, మాజీ ఎంపిటిసి తిరుమలయ్య ఆరిమాకుల అమ్మవారి ఆలయ కార్యనిర్వహణాధికారి, కమిటీ సభ్యులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీతో పాటు ఉన్నారు.

అపాచీ పరిశ్రమలో దారుణ హత్య

- కత్తెరతో పొడిచి హత్య చేసిన తోటి కార్మికుడు

విశాలాంధ్ర - తడ : తడ అపాచీ పరిశ్రమలో ఓ మహిళను కత్తెరతో పొడిచి తోటి కార్మికుడు హత్య చేసిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ సంఘటనపై విచారించగా తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం కుమ్మరిపాలెం గ్రామానికి చెందిన గౌంజి వనజ (27) అపాచీ పరిశ్రమలోని డి బ్లాక్ లో కంప్యూటర్ స్విచ్చింగ్ ఆపరేటర్ గా పనిచేస్తుట్లు అతని భర్త వెంకటాద్రి కూడా అదే పరిశ్రమలో పనిచేస్తున్నాడు. మహిళను కత్తెరతో పొడిచి చంపిన అదే గ్రామానికి చెందిన మీజురు సురేష్ అపాచీ పరిశ్రమ లోనే 11వ బ్లాక్ లో పనిచేస్తున్నాడు.కానీ శుక్రవారం సాయంత్రం 4గంటల ప్రాంతలో నిందితుడు సురేష్ వనజ పని చేస్తున్న డీ బ్లాక్ కి వెళ్లి వెంట తెచ్చుకున్న కత్తెరతో మహిళను వెనుక నుండి వీపు పైభాగంలో రెండు సార్లు బలంగా పొడవడం మహిళ కుప్పకూలి పడిపోవడంతో తోటి కార్మికులు తీవ్రంగా గాయపడ్డ వనజను సూళ్లూరుపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.సమాచారం అందుకున్న తడ ఎస్సై కొండప్ప నాయుడు సంఘటన స్తలానికి వెళ్ళి దర్యాప్తు చేపట్టగా అపాచీ పరిశ్రమ లో పనిచేస్తున్న మృతురాలి భర్త వెంకటాద్రి ని విచారించగా 12ఏళ్ల క్రితం వనజను ప్రేమించి పెళ్ళి చేసుకున్నామని వీరికి ఇద్దరు సంతానం కాగా నిందితుడైన సురేష్ గత 7 సవత్సరాలుగా వనజను వేధిస్తున్నాడని 2019, మరియు 2021లో చిట్టమురు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి కోర్టులో కూడా కేసు నడుస్తున్నదని, గత నాలుగురోజుల క్రితం తన భార్యను మరలా వేధించడం తో సురేష్ ఇంటికి వెళ్ళి పిర్యాదు చేశామని దీంతో కక్ష్య పెంచుకున్న సురేష్ శుక్రవారం ఈ దారుణానికి పాల్బడినట్లు తెలుస్తోంది.ఈ మేరకు తడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.